నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | అక్టోబర్ 07 2024 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-గండిపేట్

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. సోమవారం గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీ చిత్రపురికాలనీ పుప్పాల్‌గూడ వాసులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. సత్య నారాయణకు రూ.42 వేలు, లలితకు రూ.60 వేల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మాజీ సర్పంచ్ జైహింద్‌రావ్, నాయకులు ఎర్పుల కుమార్, శ్రవణ్‌కుమార్, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మెన్‌ను కలిసిన మాజీ ఎంపీపీ తలారి మల్లేష్



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎల్గంటి మధుసుదన్‌రెడ్డిని మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ సోమవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-గండిపేట్

మణికొండలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ మహిళల విభాగం అధ్యక్షురాలు ప ట్లోళ్ల రూపారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్కొ పూలతో బతుకమ్మను పేర్చారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దూళిపాక శ్రీతాం, వర్కింగ్ ప్రెసిడెంట్ ధన్‌రాజు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



గర్భిణీ మృతిపై విచారణ చేపట్టిన వైద్యాధికారులు



నవతెలంగాణ-తాండూరు

తాండూర్ నర్సింగ్ హెూమ్‌లో గర్భిణీ మృతిపై జిల్లా వైద్యాధికారులు సోమవారం విచారణ చేపట్టారు. తాండూరు నర్సింగ్ హెూంలో చికిత్స కోసం వచ్చిన అక్షిత అనే గర్భిణీ మృతి చెందిన సంఘటన తెలిసిందే. కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలం కొత్తపల్లికి చెందిన రమేష్ భార్య అక్షిత(20)కు గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదల సక్రమంగా లేకపోవడంతో తొలగించుకునేందుకు తాండూరు నర్సింగ్ హెూం ఆస్పత్రికి వచ్చారు. వైద్యురాలు హుస్నామహమ్మద్ చికిత్స అందించింది. ఆదివారం సాయంత్రం అపస్మారక స్థితిలోకి వెళ్లిన అక్షిత మృతి చెందింది. ఈ సంఘటన పత్రికల్లో రావడంతో సోమవారం వికారాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓలు డా.రవీందర్, డా.జీవరాజ్‌లు తాండూరు నర్సింగ్ హెూంను సందర్శించారు. ఆస్పత్రిలో గర్భిణి ఎందుకు చేరింది. ఆమె మృతికి గల కారణాలను వైద్యురాలు హుస్నామహమ్మద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలియజేస్తామన్నారు.

హిందుకు లాప్ టాప్ అందించిన మంగళి యాదగిరి



నవతెలంగాణ-చేవెళ్ల

కాలోజీ యూనివర్సిటీలో చేవెళ్ల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు కందాడ సాయన్న కుమార్తె హిందు ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా సోమవారం రచ్చబండ దుర్గామాత సన్నిధి వద్ద ఆమెను గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి సన్మానించారు. అనంతరం హిందుకు లాప్‌టాప్‌ను అందించారు. ఎంబీబీఎస్‌లో ఫ్రీ సీట్ సాధించడం గ్రామానికి గర్వకారణమని వారు అన్నారు. హిందుకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

చేవెళ్లలో ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-చేవెళ్ల

దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు చేవెళ్ల మండలంలో ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని రచ్చబండ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రివేళలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు మహాచండీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజూ అమ్మవారికి భక్తులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బతుకమ్మ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు.



సన్నాలకు ప్రత్యేక కౌంటర్లు

- రంగారెడ్డి జిల్లాలో 78 శాతం సన్నాలు సాగు
- ఎమ్ఎస్‌పీకి అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్
- జిల్లాలో 40 కొనుగోలు కేంద్రాలకు ఏర్పాట్లు
- రైతులు దళారుల చేతుల్లో మోసపావద్దు
- జిల్లా అధికారుల సూచన



సన్న రకం వడ్లకు ప్రభుత్వం ఎమ్ఎస్‌పీ (మినిమమ్ సపోర్టు ప్రైస్)కు అదనంగా క్వింటాలుకు రూ.500లు కేటాయించింది. సన్నాల కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లు సైతం నిర్వహించాలని మార్కెటింగ్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. వ్యవసాయ అధికారులు జిల్లాలో సన్నాల సాగు వివరాలు సేకరించారు. దిగుబడి అంచనాల మేరకు కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. సన్నాలు సాగు చేసిన రైతులు ప్రభుత్వం ఇచ్చే బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు రకం వడ్లకు, సన్నాలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. రైతులు దళారుల చేతుల మోసపావద్దని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

నవతెలంగాణ-రంగారెడ్డి
ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో వానకాలం సీజన్‌లో వరి సాగు సుమారు లక్ష 28 వేల ఎకరాల్లో సాగు అయింది. ఇందులో 78 శాతం సన్నాలు సాగు చేసినట్టు అధికారులు అంచనాలు ఉన్నాయి. ఇందు దిగుబడి 2 లక్షల 96 క్వింటాల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్టు అధికారులు అంచనాలు వేశారు. అందుకు అనుగుణంగా మార్కెటింగ్ వ్యవస్థను అందుబా టులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాలో 40 నుంచి 45 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

> **దళారుల చేతుల్లో మోసపావద్దు**
>
> సన్నాలు సాగు చేసిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం కింద ఎమ్ఎస్‌పీకి అదనంగా క్వింటాలుకు రూ. 500 ఇస్తోంది. దీన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి. దళారుల చేతుల్లో మోసపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించండి.
>
> – నర్సింహరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.

తేమ శాతం 17 ఉండాల్సిందే..

రైతులు ధాన్యాన్ని మార్కెట్ తీసుకువచ్చే క్రమంలో తేమ 17 శాతం ఉండాల్సి ఉంది. ఆ ధాన్యానికి ఎమ్ఎస్‌పీ ధర గ్రేడ్ (ఎ)కు రూ. 2320 ఉండగా, సాదారణ రకం ధాన్యం ధర రూ.2300 ఉంది. సన్నాలు సాధారణ గ్రేడ్ కింద వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం పంట సాగు రైతులకు ప్రోత్సాహం కింద రూ. 500లు బోనస్ కల్పిస్తోంది. దీంతో రైతు లకు కొంత ఊరటగా ఉండనుంది.

78 శాతం సన్నాలు సాగు

జిల్లాలో వరి సాగు విస్తీర్ణం లక్ష 28 వేల ఎకరాలు ఉండగా, ఇందులో 78 శాతం సన్నాలు సాగు చేశారు. దొడ్డు రకం కేవలం 22 శాతం మాత్రమే సాగులో ఉంది. జిల్లా రైతులు సన్నాలకు ప్రభుత్వం ఇచ్చే బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు అధికారులు సూచిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు చెప్పారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా.. ధ్యానాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి. ప్రభుత్వ ఇచ్చే బోనస్ పొందాలని అధికారులు సూచించారు.

అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో జరిగిన తహసీల్దార్ కార్యాలయం భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సొంత నియోజకవర్గమైన ఈ ప్రాంతానికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా పదివేలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు, గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు బీటీరోడ్లు, కడ్తాల్‌లో ఆస్పత్రి, జూనియర్ కళాశాలతో పాటు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరిక మేరకు కల్వకుర్తి నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేస్తామని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి, జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మంత్రిని శాలువాలు, తలపాగలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పీసీబీ సభ్యులు బాలాజీ సింగ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు చేగూరి వెంకటేష్, డాక్టర్ శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు జహంగీర్‌బాబా, సీనియర్ నాయకులు హన్మానాయక్, జవాహర్ లాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్‌నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, పోతుగంటి అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎక్బాల్ పాషా, నాయకులు గూడూరు భాస్కర్ రెడ్డి, జహంగీర్ అలి, యాదగిరిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, తులసి రామ్ నాయక్, రాజేష్, ఇమ్రాన్ బాబా, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



పండుగ పూట పస్తులేనా..!



- తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా
- ముఖ్యతిథిగా పాల్గొన్న గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్‌కు తమ సమస్యలు వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించే దిశగా కృషి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, శ్రామిక మహిళ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కవిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలో 52వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుధ్య, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లె ప్రగతి ప్రకృతి వనాలు, శ్మశాన వాటికలు, తదితర పనుల్లో నిత్యం కార్మికులు శ్రమిస్తున్నారని తెలిపారు. ఇచ్చే అరకొర వేతనాలు నెలలు తరబడి చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులపాలై అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో దసరా పండుగ పూట కూడా పంచాయతీ కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారం చేపడితే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిం దన్నారు. ఈ ప్రకటనను గ్రామపంచాయతీ కార్మికులు నమ్మి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినట్టు తెలిపారు. ప్రజా పాలన పేరుతో పది నెలలు గడుస్తున్నా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయడం లేదని విమర్శించారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించకపోతే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయకపోతే గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, పెంటయ్య, బుట్టి బలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జానీ మాస్టర్ బెయిల్ రద్దు చేయాలంటూ పిటిషన్

- రంగారెడ్డి జిల్లా కోర్టుకు నార్సింగి పోలీసులు
- బెయిల్ తీసుకోలేదని కోర్టుకు మెమో సమర్పించిన జానీ లాయర్
- రెగ్యూలర్ బెయిల్‌పై విచారణ 9వ తేదీకి వాయిదా



నవతెలంగాణ-గండిపేట్

లైంగికదాడి కేసులో డ్యాన్స్ మాస్టర్ జానీ మాస్టర్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ నార్సింగి పోలీసులు రంగారెడ్డి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే రెగ్యూలర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 9వ తేదీకి వాయిదా పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహిళాపై లైంగికదాడి కేసులో జానీ మాస్టర్ జైల్‌లో ఉన్నారు. అతను జాతీయ అవార్డు తీసుకునేందుకు ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు మధ్యంతర బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. అయితే జానీ మాస్టర్‌కు అవార్డును నిలిపివేసిన నేపథ్యంలో బెయిల్ రద్దు చేయాలని పోలీసులు కోర్టుకు వెళ్లారు. ఇదిలా ఉంటే మధ్యంతర బెయిల్ తీసుకోబోమని జానీ మాస్టర్ తరపు న్యాయవాది కోర్టుకు మెమో సమర్పించారు. దాంతో పోలీసులు పిటిషన్‌ను విత్ డ్రా చేసుకున్నారు. అయితే జానీ మాస్టర్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్‌పై విచారణను బుధవారానికి కోర్టు వాయిదా వేసింది.

ప్రజా సంక్షేమానికి కృషి చేస్తాం

- ప్రజల కోసమే అంబేద్కర్ భవనం నిర్మాణం
- రూ.4 కోట్లతో కమ్యూనిటీ హాల్ ప్రారంభం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



నవతెలంగాణ-గండిపేట్

సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీ 8వ వార్డులో సుమారు రూ.4కోట్లతో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నూత భవనాన్ని ఛైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ పత్తి ప్రవీన్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రజా అవసరాల మేరకు నూతన కమ్యూనిటీ హాల్‌ను ప్రజలకు అంకితం చేశామన్నారు. ప్రజలకిచ్చిన హమీలను తప్పని సరిగా అమలు చేస్తామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. సీసీరోడ్లు, డ్రయినేజీ, తాగునీటి సమస్యలను పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మెన్ బోర్రా జ్ఞానేశ్వర్, టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ ఛైర్మెన్ విజయ్‌బాబు, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, డీఇఇ నర్సింహరాజు, ఏఇ శ్రీనివాస్, కౌన్సిలర్లు పత్తి ప్రవీణ్‌కుమార్, కె.ఉషారాణి, గున్నాల అమరేందర్‌రెడ్డి, పత్తి శ్రీకాంత్ రావ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దుద్దు కిరన్‌కుమార్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, సహకార సంఘం ఛైర్మెన్ తొలుకట్ట కృష్ణ, నాయకులు వేణుగౌడ్, రామ్, వినోద్‌కుమార్, పత్తి రవీ, దుద్దు దేవేందర్, దుద్దు ప్రవీన్‌కుమార్, కమిటీ సభ్యులు పత్తి జితేందర్, కరుణాకర్, రవీ, ప్రభు, శ్రవన్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.









దుర్గ మాతను దర్శించుకున్న మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య

నవతెలంగాణ-మోమిన్‌పేట

మోమిన్‌పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో దుర్గ మాతను ఎంపీపీ ఒగ్గు మల్లయ్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో సంగిని రామమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. అయినాపూర్ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నల్ల సాయిలు, ఎర్ర రాములు, పొట్ట అంజిలయ్య, సంగిని అంతప్ప, సంగిని రాములు, సంగిని కుమార్, సంగిని కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



గుడిపాటి మధుసూదన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-పరిగి

హైదరాబాద్ హయత్ నగర్‌లో నల్లగొండ-రంగారెడ్డి మదర్ డెయిరీ చైర్మెన్‌గా గుడిపాటి మధుసూదన్‌రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేసి, పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర డైరెక్టర్‌గా ధనసిరి ప్రకాష్

నవతెలంగాణ-మర్పల్లి



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ధనసిరి ప్రకాష్ తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర డైరెక్టర్‌గా ఎన్నికైనట్టు సోమవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. షెఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ జాతీయ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ శాఖ ఎగ్గే మల్లేశం ఎమ్మెల్సీ, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీనగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర షెఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ 13 మందితో రాష్ట్ర కమిటీని ప్రకటించినట్టు ఆయన తెలిపారు. ఈ కమిటీ షెఫర్డ్ కమ్యూనిటిని గుర్తించి వారిని విద్యా పరంగా, సామాజికంగా, రాజకీయంగా, చైతన్యం చేస్తూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కమిటీలో మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ధనసిరి ప్రకాశ్‌ను ఎన్నుకోవడం పట్ల యెగ్గె మల్లేశంకు, రాష్ట్ర అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కురుమ సంఘం డైరెక్టర్‌గా నియమితులైన ప్రకాష్‌కు మర్పల్లి మండలంకు చెందిన పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌడాపూర్

చౌడాపూర్ మండలం వీరాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాల నర్సింలు నూతనంగా నిర్మించిన ఇంటి నూతన గృహ ప్రవేశ శుభ కార్యక్రమానికి సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, పీరంపల్లి రాజు, మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, మఠం రాజశేఖర్, శివకుమార్, నర్సింలు, పెంటయ్య, రాములు, కృష్ణయ్య, పరిగి అశోక్, దాసు, శ్రీను, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.



ప్రథం సంస్థ ఆధ్వర్యంలో గణిత మేళా

- ప్రథం సంస్థ మండల కోఆర్డినేటర్ పి.మురళీకృష్ణ

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ప్రథం సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు గణితం మేళా నిర్వహించినట్టు ప్రథం సంస్థ మండల కోఆర్డినేటర్ పి.మురళీకృష్ణ పేర్కొన్నారు. కొత్త గణిత అంశాలను వాలంటీర్ల సహకారంతో నేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.







నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్రాములు

నవతెలంగాణ-పరిగి

నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్రాములు అన్నారు. సీపీఐ(ఎం) పరిగి నియోజకవర్గం స్థాయి విస్తృత స్థాయి సమావేశం సోమవారం పరిగి పట్టణంలోని ఏబీఎస్ ప్లాజాలో జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్ రాములు, జగదీష్ పాల్గొని మాట్లాడారు. దేశంలో మూడోసారి అధికారంలోనికి వచ్చినటువంటి మోడీ పదేండ్ల కాలంలో అవలంబించిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని తెలిపారు. పేద ప్రజలపై భారం మోపి, కేంద్ర ప్రభుత్వం తమ జేబులను నింపుకుంటుందని విమర్శించారు. దేశంలో మహిళలపై రోజురోజుకు దాడులు, దౌర్జన్యాలు, లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. వారికి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటిన, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. రంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజల తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఐ(ఎం) పరిగి డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) పరిగి డివిజన్ కన్వీనర్‌గా ఎం.వెంకటయ్య, 11 మంది సభ్యులతో నూతన పరిగి డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు సతీష్, కన్వీనింగ్ కమిటీ సభ్యులు నర్సమ్మ, హబీబ్, సత్యయ్య, మహిపాల్ రెడ్డి, మాంజిల్, రాజేందర్, బీరప్ప రఘురాం, సత్తయ్య, రాంచెంద్రయ్య, నర్సింహా, లాలు తదితరులు పాల్గొన్నారు.

హన్మంతు ముదిరాజ్ మృతి ముదిరాజ్ సంఘానికి తీరని లోటు

- డీసీసీ ప్రధాన కార్యదర్శి హన్మంతు ముదిరాజ్
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెలిమిల్ల బాల ముకుందం ముదిరాజ్

నవతెలంగాణ-కుల్కచర్ల



కుల్కచర్ల మండలం కేంద్రానికి చెందిన కాటన్‌పల్లి హన్మంతు ముదిరాజ్ మరణం ముదిరాజ్ సంఘానికి తీరనిలోటని డీసీసీ ప్రధాన కార్యదర్శి హన్మంతు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పరిగి సివిల్ కోర్టు ఏజీబీ చెలిమిల్ల బాల ముకుంద ముదిరాజ్ అన్నారు. పరిగి మండలం జాఫర్‌పల్లి గ్రామంలోని మోడల్ స్కూల్లో పీడీగా విధులు నిర్వహిస్తున్న కాటన్‌పల్లి హన్మంతు ముదిరాజ్ ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. రాజకీయ పార్టీల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు పాల్గొని మృతదేహాన్ని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరితో ఆప్యాయంగా పలకరించే కాటన్‌పల్లి హనుమంతు ముదిరాజ్ మరణ వార్త ఎంతో బాధించిందన్నారు. కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం ముదిరాజు సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ సీఐ రామస్వామి ముదిరాజ్, డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్, అంజిలయ్య ముదిరాజ్, రామకృష్ణ, వెంకటయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చంద్రలింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



'ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలి'

నవతెలంగాణ-దోమ

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దోమ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నెలకొల్పిన శ్రీ దుర్గామాత అమ్మవారికి గ్రామానికి చెందిన మానససురేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-చౌడాపూర్



పరిగి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. చౌడాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చెవ్వ రమేష్ వల్ల అమ్మ రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయన్ని స్థానిక నాయకులతో తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, పీరంపల్లి రాజు, మఠం రాజశేఖర్, శివకుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాలనర్సిములు, పెంటయ్య, రాములు, కృష్ణయ్య, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి పరిగి అశోక్, దాసు, శ్రీను, ప్రభు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



పరిగి మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీడీఎంఎ

నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఐఏఎస్ సీడీఎంఎ గౌతమ్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం తనిఖీ చేశారు. అనంతరం పరిగి మున్సిపల్ చైర్మెన్ ముకుంద అశోక్ కుమార్‌తో కలిసి జంతు జన నియంత్రణ కేంద్రాన్ని సందర్శించారు. డంపింగ్ యార్డు, జీపీఏ ఆటో ట్యాగింగ్, భువన్ అప్డేట్, పట్టణ పారిశుధ్యం తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటయ్య, అధికారులు డిఈఈ రాకేష్, మేనేజర్ నరేష్ కుమార్, సంపత్ కుమార్, దశరథం, భీమన్న, మెప్మా సిబ్బంది పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






భూ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

- క్షణకావేశం, దాడులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయా
- పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి

నవతెలంగాణ-దోమ

భూ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని క్షణకావేశంతో దాడులకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పరిగి డీఎస్పీ కరుణ సాగర్‌రెడ్డి పేర్కొన్నారు. దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఆసైన్డ్ భూమి విషయంలో ఆదివారం జరిగిన దాడి ఘటన స్థలాన్ని సోమవారం క్షేత్రస్థాయిలో దోమ తహసీల్దార్ పురుషోత్తంతో పరిగి డీఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 94 ఆసైన్డ్ భూమి విషయంలో రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయిలో సర్వే చేయించి ఇరు కుటుంబాలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. చిన్న చిన్న విషయాలతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యలు ఉంటే రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని, అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్, ఆర్ఐ సుదర్శన్, రామచంద్రారావ్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





ఇంజనీర్ ఉద్యోగం సాధించిన పిట్ల సాయికి సన్మానం

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దివంగత పిట్ల నర్సింలు కొడుకు పిట్ల సాయివంశీకి బెంగళూరులో వీఎల్ఎస్ఐ డొమైన్ క్వాల్కమ్ క్లయింట్‌లో అనలాగ్ లేఅవుట్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించారు. సోమవారం పరిగి పట్టణంలో చంద్రయ్య నివాసంలో ఉద్యోగం సాధించిన సాయి వంశీను మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.



దోమ పరిధిలోని బొంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకంలో మంజూరైన ఉచిత గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్స్ 286 పత్రాలను గ్రామస్తులుకు అందజేసినట్టు కాంగ్రెస్ మండల నాయకులు యాదవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మీన, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతుకుమార్, బొంపల్లి పెద్దలు అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, చంద్రశేఖర్, రాము, ఖాలీమ్, భాషీర్, ఇంతయాజ్, మల్లరెడ్డి, భాస్కర్, ప్రభు, రమేష్, హైమద్, ముబెర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

రైతు బిడ్డకు ఎంబీబీఎస్ సీటు

- సురభి వాణి మెడికల్ కాలేజీలో అడ్మిషన్
- కష్టపడి చదివి సత్తాచాటిన వినయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-కొడంగల్



చిన్నప్పటి నుంచి బాగా చదవాలని ప్రోత్సహించే అమ్మా, నాన్నలు మాకోసం పడుతున్న ప్రతి కష్టాన్ని చూసి. నేను బాగా చదవాలి. గొప్పగా జీవించాలనుకున్నా. అమ్మానాన్నలు తలో పని చేసుకుంటూ చాలా కష్టపడి చదివించారు. నేను అలాగే చదివాను. ఎంబీబీఎస్ సీటు సాధించాలని అనుకున్న. కష్టపడి సాధించా. ఒక్కరూపాయి ఖర్చు లేకుండా ఎంబీబీఎస్ చదువుకునే అవకాశం దక్కింది అని విద్యార్థి తెలిపారు.

కొడంగల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గొల్ల పెద్ద ఆశప్పది సాధారణ రైతు కుటుంబం. పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవించే ఆశప్పకు ఊళ్లో వరి, ఇతర పంటలు వేస్తు జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఉన్నంతలో పిల్లలను ఎంత కష్టమైనా చదివించాలనే సంకల్ప దీక్షతో చదివించడంతో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కష్టానికి తగ్గ ఫలితం లభించిందన్నారు. ప్రస్తుతం కుమారుడు వినయ్ కుమార్ యాదవ్ సిద్ధిపేట సురభి వాణి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో సీటు సంపాధించాడు.

వినయ్‌కుమార్ నీట్‌లో తొలి ప్రయత్నంలో 503 మార్కులు సాధించి వినయ్‌కుమార్ యాదవ్ ఎంబీబీఎస్‌లో సీటు దక్కించుకున్నాడు. తన కొడుకు ఎంబీబీఎస్‌లో సీటుదక్కిందని తల్లిదండ్రులు ఆశప్ప దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలను పూర్తి చేసుకొని, ఇప్పుడు సిద్ధిపేటలోని సురభి వాణి మెడికల్ కాలేజీలో వైద్య విద్యను సైతం కొనసాగించే అవకాశం రావడంపై వినయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశాడు.



నార్మాక్స్ మదర్ డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసుదన్‌రెడ్డి సమక్షంలో నార్మాక్స్ మదర్ డెయిరీ డైరెక్టర్‌గా ఆగిరాల నర్సింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో హయాత్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే అభినందించి వారియితీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి - వికారాబాద్
మంగళవారం | అక్టోబర్ 08 2024 | www.navatelangana.com

కేశంపేట సీఐగా నరహరి



నవతెలంగాణ-కేశంపేట

రంగారెడ్డి జిల్లా కేశంపేట సీఐగా బి. నరహరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ రాజ్‌కుమార్ సీఐకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అందరం చట్టాన్ని గౌరవిద్దామన్నారు. చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడిన ప్రతి ఒక్కరూ శిక్షకు అర్హులేనని తెలిపారు. న్యాయ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే ఫ్రెండ్లీ పోలీసులకు ఇబ్బంది కలిగించకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది శివలింగం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

శాంతమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల కేంద్రంలో వారం రోజుల క్రితం మల్ల శాంతమ్మ మృతి చెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సేవా సమితి ఆధ్వర్యంలో మృతురాలు మల్ల శాంతమ్మ కుటుంబానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్ సహాయంతో 50 కిలోల బియ్యం అందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా పబ్లి సిటీ సెల్ కన్వీనర్ పోతుగంటి మహేష్, పుల్లయ్య, నరసింహ, భరత్ ప్రశాంత్, నవీన్ తదితరులున్నారు.

నూతన శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తలకొండపల్లి

స్వయం ఉపాధితో ఎదగాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన అంబటి శ్రీను దేవుని పడకల్ గ్రామం, కడ్తాల్ మెయిన్ రోడ్డు సమీపంలో నిర్మించిన నూతన శ్రీ లక్ష్మి నర్సింహ్మ స్వామి ఫంక్షన్ హాల్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అంబటి శ్రీను లావణ్య కుటుంబ సభ్యులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్‌రెడ్డి, శతాబ్ది టౌన్‌షిప్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మాజీ సర్పంచ్‌లు రమేష్ యాదవ్, రఘుపతి. కాంగ్రెస్ నాయకులు భిక్షపతి, సత్యం, రమేష్, జంగయ్య అంజయ్య, యాదయ్య, కార్యకర్తలు అభిమానులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కేశంపేట

తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల జంగయ్య వారం రోజుల క్రితం మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీస కరుణాకర్‌రెడ్డి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ.5 వేల ఆర్థిక సాయం, 50 కిలోల బియ్యం, 5 కేజీల వంట నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య, చింతల వెంకట్ రెడ్డి, లాలమెని చంద్రయ్య, రాఘవేందర్, గుత్తి శేఖర్, నర్సింహారెడ్డి, చాకలి నిరంజన్, రాంరెడ్డి, బాషమెని శేఖర్, మట్ట భిక్షపతి, కందన శివయ్య, శ్రీనివాస్ రెడ్డి, మహలింగం, శంబుల శేఖర్, శ్రీను, అంజనేయులు, రాములు, అల్వాల కృష్ణ, మల్లయ్య, నాగిళ్ల యాదయ్య, శేఖర్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు పార్టీలకతీతంగా సంఘటితం కావాలి

భారతీయ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి



నవతెలంగాణ-షాబాద్

రైతులు పార్టీలకు అతీతంగా సంఘటితమై సమస్యలను పరిష్కరించుకుందామని భారతీయ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడుతూ రైతులు పార్టీలకు అతీతంగా సమావేశమై సమస్యలు పరిష్కరింకుందామన్నారు. విద్యుత్, రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యానారాయణరెడ్డి, మండల కార్యదర్శి కృష్ణ, నాయకులు చంద్రయ్యగౌడ్, నర్సింహారెడ్డి, ఒగ్గు మల్లయ్య కృష్ణ, వీరేషం, రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

- తవ్వోజు రమేష్ చారిని అభినందించిన గ్రామ పెద్దలు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చంద్రధన గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని గ్రామ సామాజికవేత్త తవ్వోజు రమేష్ చారి అన్నారు. సోమవారం దసరా పండుగ సందర్భంగా చంద్రధన గ్రామ సామాజికవేత్త తవ్వోజు రమేష్ చారి వీధిలైట్ల ఏర్పాటు కోసం తన సొంత నిధులు రూ.10. వేలు కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న నిధులు కేటాయించడం లేదన్నారు. కనీసం దసరా పండుగ ఏర్పాట్లకు వీధిలైట్లు ఏర్పాటు చేసి, శానిటేషన్ చేయాలని కార్యదర్శిని గ్రామ సభలో అడగగా 'మాకు నిధులు రావడం లేదని' తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పండుగకు అన్ని ఏర్పాట్లు చేసి, గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, అయ్యప్ప, మనోహర్, సత్తయ్య పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం





నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన తహసీల్దార్ కార్యాలయం భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా 80 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అదే విధంగా పలువురు గీతా కార్మికులకు కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్లను మంత్రి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ శశాంక్, ఆర్డీఓ అనంత్‌రెడ్డి, తహసీల్దార్ ముంతాజ్ బేగం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఆమన గల్ వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షులు మలె మల్లేష్ గౌడ్, ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్, ఆమనగల్ కడ్తాల్ సీఐలు ప్రమోద్ కుమార్, శివప్రసాద్, ఎస్ఐలు వరప్రసాద్, వెంకటేష్, కేఎస్ఆర్ సేవాదళం సభ్యులు మెకానిక్ బాబా, నరేష్ నాయక్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుందాం

అందరికీ ఆదర్శంగా నిలుద్దాం

డా. బీఆర్ఆర్ జిల్లా కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కేశంపేట

దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ చదవాలన్నదే మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయమని, వారి అడుగుజాడల్లో మనమంతా నడుచుకుందామని అంబేద్కర్ పే బ్యాక్ టూ ద సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు విక్రాంత్, అమృత్‌రావు, సంతోష్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని కేశంపేట మండలం కాకునూరు స్వేరో సర్కిల్‌ను వారు సందర్శించారు. కాకునూరు స్వేరో సర్కిల్‌కు ప్రొజెక్టర్‌ను అందజేశారు. విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, మార్కర్లు, ప్యాడ్లు, స్నాక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని స్వేరో సర్కిల్ డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులకు మంచి పరిజ్ఞానం అందుతుందన్నారు.మోటివేషన్ స్పీచ్ వివిధ క్లాసులకు సంబంధించిన పాఠ్యాంశాలు, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రొజెక్టర్ ద్వారా విని చూసి నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ కుడిచేతిని సమాజంలో ఉన్న వారందరికీ చేదోడు, వాదోడుగా చూడాలనీ, ఎడమచేతిని తమ కుటుంబం కోసం పని చేయాలనీ, రెండు చేతులు చేయాల్సిన పనులను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమలో స్వేరో సర్కిల్ కాకునూరు ఇన్‌చార్జి లింగం,స్వేరో నెట్‌వర్క్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలరంజగన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ కుమార్, కోశాధికారి మల్లేష్,కాకునూర్ కమాండర్ మల్లేష్, రమేష్,యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (టీడీఎఫ్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు







నవతెలంగాణ-శంకర్‌పల్లి

తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (టీడీఎఫ్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు శంకర్‌పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామ శివారులో వనిత చేయూత మహిళ విభాగం సౌజన్యంతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ స్పోక్స్ పర్సన్ భవాని రెడ్డి హాజరై బతుకమ్మ సంబు రాలను ప్రారంభించారు. మోకిలాలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరై బతుకమ్మ, దాండియా కార్యక్రమంలో నృత్యాలు చేశారు. బెస్ట్ ట్రెడిషనల్ బతుకమ్మ చేసిన మహిళకు మొదటి బహుమతి, మోస్ట్ క్రియేటివ్ బతుకమ్మ చేసిన మహిళకు రెండోవ బహుమతి, బతుకమ్మ బుట్ట బొమ్మగా రెడీ అయిన మహిళకు మూడోవ బహు మతిగా టీడీఎఫ్ ప్రకటించి వారికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీఎఫ్ ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ ప్రపంచంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా దేశాలలో బతుకమ్మ పండుగను నిర్వ హించడం తెలంగాణకు గర్వ కారణమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతు కమ్మ పండుగ విశ్వవ్యాపితం అయిందన్నారు. 9 రోజుల పాటు బతుకమ్మకు ప్రతి రోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. సుభిషి చైర్మెన్ సతీమణి వాణి తిమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ఆడ పడుచులు అంతా సంబురంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని అన్నారు. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలం గాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొ న్నారు. నిజామాబాద్ జానపద బృందంతో ఆలపించిన పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి శారద శారీస్, సుభిషి, విజేత సూపర్ మార్కెట్, నిఖిల కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలప్‌మెంట్, ప్రాజన క్రియేషన్స్, రుచికరం, క్రిస్టల్ స్ప్రింగ్స్ వాటర్ వంటి వారు స్పాన్సర్ చేశారు. బతుకమ్మ సంబురాలకు ఏర్పాట్లకు కృషి చేసిన వాణి, వేణుగోపాల్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వాణి తిమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



నవతెలంగాణ-మొయినాబాద్

అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. సోమవారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకూ రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తైనా పనులను ఎందుకు ప్రారంభం కావడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయనీ,అనేకమంది ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ప్రస్తుతం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రోడ్డు విస్తరణ పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. లేనియెడలా సీఐటీయూ ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ మొయినాబాద్ మండల నాయకులు మహేందర్, చెన్నయ్య, రవీందర్, హైమద్, బాలు, రవి, శ్రీను, నర్సింహా, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండ

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తలకొండపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయం ఎదుట తహసీల్దార్ అధ్యక్షతన, డోకుర్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కలిసి 34 మందికి లబ్ది దారులకు ఒక్కొక్కరికి రూ. లక్షా116ల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద ఇంటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షే మానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. గతంలో రైతుబంధు పేరిట రైతుల ఖాతాలో ప్రతి ఎకరా నికి రూ.5వేలు జమ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఎకరానికీ 7500 రూపాయలు చొప్పున ఏడాదికి రూ.15000 లు రైతుల ఖాతాలో జమ చేయబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, నాయకులు డేవిడ్, నర్సింలు, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, రేణురెడ్డి, ఎండి అరిఫ్, చెన్నకేశవులు, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి నూతన సీఐగా శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి నూతన సీఐగా శ్రీనివాస్‌గౌడ్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన అబుల్లాఖాన్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఇక్కడికి వచ్చిన నూతన సీఐ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ సీఐగా పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు తీసుకుంటా మన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే, సహించబోనని హెచ్చ రించారు. ప్రజలు ఏ సమస్య వచ్చినా తన వద్దకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని ప్రజలతో సమన్వయంతో కలిసి పని చేస్తానని తెలిపారు.

'గ్రంథాలయాల అభివృద్ధికి కృషి'



నవతెలంగాణ-షాబాద్

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని స్వగృహంలో కాంగ్రెస్ షాబాద్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నేతలు ఆయను కలిసి శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చెన్నయ్య, అశోక్, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్‌నాయక్, జనార్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, మాణిక్యం పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ

- పాత గ్రామ పంచాయతీ భవనంలో ప్రారంభం



నవతెలంగాణ-కొత్తూరు

జన శిక్షణ సంస్థ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం కొత్తూరు పాత గ్రామపంచాయతీ భవనంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మూడు నెలల పాటు కొనసాగే ఈ శిక్షణా కేంద్రంలో 40 మంది మహిళలు శిక్షణ తీసుకుంటారని అన్నారు. ఒక్కో బ్యాచ్‌కి 20 మంది చొప్పున మహిళలకు శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ రామ్మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌లకు కొత్తూరు మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎమ్మే సత్యనారాయణ

- అంచలంచెలుగా రాష్ట్రస్థాయికి...



నవతెలంగాణ-కొత్తూరు

షెఫర్డ్స్ ఇండియా ఇంటర్‌నేషనల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎమ్మె సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఆ సంఘ జాతీయ అధ్యక్షులు కర్నాటక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ సభ్యులు విశ్వనాథం, కురుమ సంఘ రాష్ట్ర అధ్యక్షులుఎగ్గె మల్లేశం కురుమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ కురుమ సమక్షంలో ఆయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కురుమల అభివృద్ధి సంక్షేమానికి తగిన కృషి చేస్తామన్నారు. కురుమలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా బూరుగడ్డ నాగేష్, ఉపాధ్యక్షులుగా వస్పరి శంకర్ లను ఎన్నుకున్నారు.

'ఎస్సీ వర్గీకరణ లేకుండా టీచర్ పోస్టులు భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే'



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఎస్సీ వర్గీకరణ లేకుండా టీచర్ పోస్టులు భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాటిగల ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ ఈ నెల 9న రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేయనున్నట్టు తెలిపారు.సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌లో ఎస్సీ,వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీలిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, 11,062 మంది టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందన్నారు. రేవంత్‌రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్టుగా ఉందని విమర్శించారు. త్యాగాలు చేసి ముప్పై ఏండ్ల పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమన్నారు. మాల నాయకుల బ్లాక్ మెయిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టులనీ, మాలలకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని విమర్శించారు. దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు , నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి కలెక్టర్ కార్యాలయాల వరకూ నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు శంషాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో నిరుద్యోగులు, విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



దోమ మండలం రాకోండా గ్రామంలో దళితులపై మారణ హోమం సృష్టించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు,దళిత యువశక్తి కుల్కచర్ల మండల అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ డిమాండ్ చేశారు. భూమి ఘర్షణలో గాయపడ్డ రాకొండ గ్రామానికి చెందిన మనోజ్ వారి కుటుంబ సభ్యులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. దళిత కుటుంబంపై కర్రలతో కొట్టి హత్యా ప్రయత్నం చేశారని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుల్కచర్ల

చలో శంషాబాద్ ఎమ్మార్పీఎస్ నిరసనను జయప్రదం చేయండి



నవతెలంగాణ-తలకొండపల్లి

ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9న శంషాబాద్‌లో నిర్వ హించే ఎమ్మార్పీఎస్ నిరసనలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్, ఏఎస్ఎఫ్, ఎఎస్‌పీ సంఘాలు హాజరుకావాలని కోరారు.

బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదు

- బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు లాలగారి జంగయ్య
- బీఆర్ఎస్ అధికారంలోనే అభివృద్ధి జరిగిందని మరచి పోవద్దు



నవతెలంగాణ-మంచాల

బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తే సహిం చేది లేదని బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు లాలగారి జంగయ్య అన్నారు. సోమవారం మం డల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కేవలం బీ ఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం సమంజసం కాదనీ,మీకు చేతనైతే అభివృద్ధి చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకపోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. గతంలో 'మీ రు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎన్ని సంవత్సరాలు దూరంగా ఉన్నారో గుర్తు చేసుకోవాలని, రాక రాక ఇబ్రహీంపట్నం లో ప్రజలు అధికారం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయకుండా మూడు పర్యాయాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అంతో అభివృద్ధి చేసిన మా నాయకుల పై విమర్శలు చేస్తే సహించేది లేదురు' అని అన్నారు. 'మీరు అధికారంలోకి వచ్చిన 100 రోజులోనే 6 గ్యారెంటీలు అమలు చేస్తాం' అని ఇచ్చిన హామీలను అమలు చేసేది చేత కాక పైగా విమర్శలు చేయడం సమంజసం కాదని 'మీకు చేతనైతే ఇచ్చిన హామీలను అమలు చేసి మీ నిజాయితీనీ నిరూపించుకోవాలి' అని అన్నారు. ఫార్మాసిటీని వెంటనే రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి గాలికి వదిలేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైన బీఆర్ఎస్‌పై విమర్శలు మానుకుని చేతనైతే అభివృద్ధి చేసి నిరూపించుకోవాలన్నారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కా దని ఇచ్చిన అధికారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంపై దృష్టి సా రించి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



నవతెలంగాణ-కేశంపేట

టిప్పర్, బైకు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామ శివా రులో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం బూర్గుల గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య బైక్‌పై వెళ్లుతుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీ కొనడంతో మల్లయ్య కిందప డటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి కారకుడైన టిప్పర్ డ్రైవర్ టిప్పర్‌తో సహా పరారయ్యాడు. పాపిరెడ్డి గూడా గ్రామస్తులు వెంబడించి టిప్పర్‌ను పట్టుకున్నట్టు సమాచారం. చికిత్స నిమిత్తం మల్లయ్యను బంధువులు ఆస్పత్రికి తరలించారు.

నూతన గ్రంథాలయ చైర్మెన్‌ను కలిసిన దావల్‌గారి గోపాల్ రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా ఎన్నికైన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో పామేన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దావల్‌గారి కరుణాకర్ రెడ్డి, పామేన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్క అనిల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిర్దవెల్లి తైబజారును దక్కించుకున్న శేఖరప్ప



నవతెలంగాణ-కేశంపేట

నిర్దవెల్లి గ్రామ తైబజారును గ్రామానికి చెందిన దుర్గి శేఖరప్ప దక్కించుకున్నారు. సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీఓ. లక్ష్మి అధ్యక్షతన తైబజార్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో రూ. 65 వేలకు శేఖరప్ప కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య, సిలివేరు చంద్రయ్య, రంగయ్య, శ్రీను, శివ, శ్రీశైలం, జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి తాండూరులో లారీలు బంద్



- లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్ణయుం
- డిమాండ్లు ప్రకటించిన అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ ఘని

నవతెలంగాణ-తాండూరు

తాండూరులో మంగళవారం నుంచి లారీల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాండూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అ సోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ ఘని అన్నారు. సోమవారం తాండ్ర పట్టణ కేంద్రంలో లారీ అసోసి యేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా లారీల కిరాయిలు గిట్టుబాటు కావడం లేదన్నారు. సిమెంటు ఫ్యాక్టరీలలో సిమెంటు లోడింగ్ అన్‌లోడింగ్ తమకు తలకు మించిన భారంగా తయారయింది అన్నారు. అన్‌లోడింగ్ కారణంగా ఒక్కొక్క లారీ వారం రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీల కిరాయిలు గిట్టుబాటు కాకపోవడంతో ఫైనాన్సుల్ కూడా చెల్లించలేక కార్తిక కుటుంబ పరిస్థితులు ఇబ్బందుల గురవుతున్నామన్నారు. లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారని అన్నారు. లారీ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపుమేరకు ట్రాన్స్ ఫోర్స్ అందరూ సహకరించాలన్నారు. పది సంవత్సరాల నుండి కంపెనీ కిరాయిలు ఇప్పటివరకు అదే కిరాయిలు ఉండడంతో గిట్టుబాటు కావడం లేదన్నారు. సిమెంట్ కంపెనీలు లారీల కిరాయిలను పెంచకపోవడంతో లారీల యజమానులు తీవ్ర నష్టపోతున్నామన్నారు. లారీ కిరాయిలను పెంచే వరకు బంద్ కొనసాగిస్తామన్నారు. సరుకు రవాణా విషయంలో లోకల్ లారీలకు మొదటి ప్రాధా న్యత కల్పిం చాలన్నారు. ఈ డిమాండ్లకు కంపెనీలు అంగీకరించే వరకు బంద్ కొసాగుతుందన్నారు. ట్రాన్స్ ఫోర్స్ టపాల్ మామూలు లారీ ఓనర్స్ దగ్గర తీసుకో కూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఓనర్స్ వెల్ఫేర్ అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి శివకుమార్, గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల నర్సింలు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మిషన్ భగీరథ సహాయకుల శిక్షణ



- శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందజేసిన ఈఈ రాజేశ్వర్

నవతెలంగాణ-మొద్దుల

గ్రామాలలో తాగునీటి సహాయకులుగా పనిచేస్తున్న సిబ్బందికి నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణ సోమవారం సాయంత్రం ముగిసింది. మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన చివరి రోజు పైపులైన్ లీకేజీ నివారణ చర్యలు శిక్షణా కార్యక్రమానికి ఈఈ రాజేశ్వర్, ఎంపీడీవో పద్మావతి పాల్గొని శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఈఈ రాజేశ్వర్ మాట్లాడుతూ..తాగునీటి సరఫరాల పనిచేస్తున్న సహాయకులు తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలపైన సహాయకులు సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్, ధీరజ్, నరేష్ గణేష్ రెడ్డి, పైప్‌లైన్ మెకానిక్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



- సుమారు 2 కిలో మీటర్లు ఉండే రోడ్డుపై భారీ గుంతలు
- రోడ్డుపై భారీ గుంతలు పడడంతో నిత్యం ప్రమాదాలు
- పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

నవతెలంగాణ-చేవెళ్ల

ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేయించారు. సోమవారం చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల చౌరస్తా నుంచి గ్రామం వరకు ఉన్న గుంతలను సీసీతో పూడ్చడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా మొరం పోయించారు. సుమారు 2 కిలో మీటర్లు ఉండే ఈ రోడ్డుపై భారీ గుంతలు పడడంతో నిత్యం ప్రమాదాలు జరిగేవనీ, వాటిని నివారించేందుకు రిపేర్లు చేయించిన ప్రతాప్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ వాజిద్, మాజీ ఎంపీటీసీ బూర్ల సాయినాథ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, నేతలు ఖాజమో యినుద్దీన్, గోనె జంగారెడ్డి, మల్గని సత్యం, ఎండీ హఫీజ్, గౌడిచర్ల మాణిక్యం, శ్రీనివాస్, చానాపాషా తదితరులున్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

- న్యాలట గ్రామం సుచేరి ఫామ్స్‌లో వెల్డింగ్ మిషన్‌కు కనెక్షన్ ఇస్తుండగా ఘటన



నవతెలంగాణ-చేవెళ్ల

దుద్గాగు గ్రామానికి చెందిన గూడెం శ్రీనివాస్ (42) ఎలక్ట్రీషియన్ సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌తో మరణించారు. చేవెళ్ల పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... గూడెం శ్రీనివాస్ సోమవారం న్యాలట గ్రామ పరిధిలోని "సుచేరి ఫామ్స్"లో ఎలక్ట్రీషియన్ వర్క్ చేసేందుకు వెళ్లాడు. అక్కడ ట్రాన్స్‌ఫారం నుండి ఎంసీకి కలెక్షన్ ఇచ్చారని, ఆ కనెక్షన్ సింగల్ ఫేస్ నుండి వెల్డింగ్ మిషన్‌కు కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపో యాడు. అతన్ని వెం టనే చికిత్స కోసం అక్కడ పనిచేస్తున్న వ్యక్తులు పీఎంఆర్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను చనిపోయినట్లు తెలపగా అక్కడ నుండి మృతున్ని చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నూతన తహసీల్దార్ భవనం మంజూరు చేయండి

- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మొద్దుల

మొద్దుల మండలానికి నూతన తహసీల్దార్ భవనాన్ని మంజూరు చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గౌరవరం ప్రభాకర్ రెడ్డి, సూదిని కొండల్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం కడ్తాల మండల నూతన తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయనను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో స్థానిక నాయకులతో కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాల క్రితం మండల వ్యవస్థ ఏర్పడినప్పుడు నిర్మించిన ప్రస్తుత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అధికారులు, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. వర్షాకాలంలో పలు గదులు వర్షాలు కురిసినప్పుడు కొన్ని రోజులపాటు కురుస్తూ పరిపాలన వ్యవస్థకు అంతరాయం కలుగుతుందని వారు వాపోయారు. అస్తవ్యస్తంగా విద్యుత్, ఇరుకిరుకు గదులతో అధికారులు సిబ్బంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నూతన భవనం మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలి





- ఎంపీడీవో
- ప్రత్యేక అధికారులు కూడా గ్రామాల్లో తప్పని సరిగా ఉండాలి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ 2025-26 వరకూ సంబంధించిన ఎంజీఎన్ఆర్ఇజీఎస్ లేబర్ బడ్జెట్ ప్లానింగ్ ప్రాసెస్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రత్యేక అధికారులు కూడా గ్రామాల్లో తప్పని సరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ.గిరిరాజు, శంకర్ పల్లి వ్యవసాయశాఖ ప్రత్యేక అధికారి పి.సురేష్‌బాబు, ఏపీవో నాగ భూషణం, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన పీఏసీ చైర్మెన్ గాంధీ
- అవకాశాన్ని మహిళామణులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చందానగర్


మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని , స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతన దించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అని పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో పీసీఐ ఇండియా గ్లోబల్ ఎన్‌జీవో సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ కింద రూ. 4 లక్షలు బ్యాంక్ ఆర్థిక సహాయం ద్వారా రూ. 4 లక్షలు మొత్తం రూ.8 లక్షలతో ఇందిరా మహిళా శక్తి క్యాం టీన్‌ను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డీసీమోహన్‌రెడ్డి, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రాజెక్టు ఆఫీసర్ ఉషారాణి మహిళ సోదరీమణులతో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతన దించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల మహిళ సోదరీమణులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇందిరా మహిళశక్తి క్యాంటీన్లు ప్రతి డివిజన్‌లో విస్తరిస్తామని, పేద ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. పేదల, మధ్య తరగతి ప్రజల ఆకలిని తిరుస్తుందని ఎంతో మందికి చేయూత నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మిరియాల రాఘవ రావు, జనార్ధన్ రెడ్డి, ఉరిటీ వెంకట్‌రావు, అక్తర్, కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



దోమ మండల పరిధిలోని గ్రామంలో దళితులపై మారణ హెూమం సృష్టించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ దళిత సంఘాల నాయకులు మనోజ్ కుమార్ అన్నారు. ఘర్షణలో గాయపడ్డ అదేగ్రామానికి చెందిన మనోజ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దళిత కుటుంబంపై కర్రలతో వెంటాడించి కొట్టి చంపే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇలాంటి వారిపైన ఎస్సీ, ఎస్టీతో పాటు మర్డర్ కేసులు కూడా నమోదు చేయాలని దళిత సంఘాల తరఫున కోరుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

మృతిచెందిన టీచర్ నర్సిములు



నవతెలంగాణ-మర్పల్లి

కలం రాయనంటోంది కుంచె బొమ్మను గీయనంటోంది. గొంతు నేను పాడనంటోంది రచయితగా, కవిగా, గాయకునిగా ఒక వైతాళికుడుగా ఎన్నె న్నో మరేన్నో కార్యక్రమాలను చేసిన ఆ గొంతు మూగబోయింది. మృదు స్వభావి, స్నేహశీలి, అందరితో ఆత్మీయంగా ఉండే అందరి చిరునవ్వుతో పలకరించే మహామనిషి మృతిచెందారంటే నమ్మకలేక పోతున్నాం అంటున్నారు పలువురు. ఉపాధ్యాయలోకానికి నాయకుడిగా ఏనలేని సేవలందించిన పీఆర్‌టీయూ టీఎస్ మండలశాఖ మాజీ అధ్యక్షులు నర్సిములన్న సోమవారం హైదరాబాద్‌లోని ఆలివ్ ఆస్పత్రిలో మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పీఆర్‌టీయూ సంఘానికి ఎన్నో సేవలందించిన వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో 6 తరగతి ఆంగ్ల పుస్తకంలో తను గీసిన బొమ్మలే ఇప్పటికీ ఎప్పటికీ గుర్తు ఉండేలా తన నైపుణ్యాన్ని జోడించి వేశారు. అయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

శ్రీకనకదుర్గ కాళీమాత ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



విజయదశమి సందర్భంగా మియాపూర్‌లో శ్రీకనక దుర్గ కాళీ మాత ఆలయంలో ప్రతీ సంవత్సరం కన్నుల పండుగగా నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 3వ తేదీన ప్రారంభమయ్యాయి. శ్రీ కనక దుర్గా కాళీమాత ఆలయ చైర్మెన్, కాళీమాత పూజారి సందీప్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతీ రోజూ అమ్మవారికి ఉదయం హెూమం, సాయంత్రం కుంకుమార్చనలతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అమ్మవార్ల సేవలలో పాల్గొని వారి దర్శనం కోసం వేలాదిగా తరలి వస్తున్నారు. విద్యుద్దీపాల కాంతులతో వెలిగిపోతున్న అమ్మవారి ఆలయం నిర్వహణ కమిటీ వారి సహకారంతో ముందు ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

దుర్గాదేవి పూజలో పాల్గొన్న కార్పొరేటర్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్‌లోని ఆదర్శనగర్ కమిటీ హాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు చండీ దేవి అవతారంలో విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేసిన చండీ హెూమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని కాలనీలలో బస్తీలలో అమ్మవారిని ప్రతిష్టించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, స్వరూప రాణి, బస్వలింగం, శివయ్య, వెంకటచారీ, శివరామ కృష్ణ, రాధాకృష్ణ మూర్తి, రమేష్, రామనాథ్, వాణి, దీప, వీణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి ఆర్థికసాయం

- బండ లేమూర్ మాజీ సర్పంచ్ పాతు లోత్ మంగ శ్రీనివాస్




నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలో రెండు రోజుల క్రితం పిడుగు పాటుకు గురై 7 గొర్రెలు చనిపోయిన మల్లం దశరథ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారని బండ లేమూర్ మాజీ సర్పంచ్ పాతు లోతు మంగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిడుగు పాటుకు గురై గొర్రెలు చనిపోయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుక వెళ్లి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎం.ఐలయ్య, మాజీ సర్పంచ్ ఈశ్వర్, నాయకులు ఎస్.చంద్రయ్య, ఎల్.మల్లేష్, జే.రాజు, ఎచ్.విక్రమ్ తదితరులు ఉన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా ఎం.సుజాత

- ఎంపీడీఓ బాల శంకర్
- అధికారులతో కన్వర్జెన్సీ మీటింగ్



నవతెలంగాణ-మంచాల



మండల ప్రత్యేక అధికారిగా ఎం.సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారని ఎంపీడీఓ బాలశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో 2024-2025 ఉపాధి హామీ పనుల గుర్తింపు, ఆమోదంపై కణ్వర్జెన్సీ సమావేశం నిర్వహిం చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉమారణి, పంచాయ తీరాజ్ ఏఈ మల్లా రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ పావని, పర్యవేక్షకులు డీఎం అజీమ్, ఏపీఓవీరంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శిలు, సేర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వలస కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ రుద్రకుమార్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో వలస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని క్లస్టర్ కన్వీనర్ రుద్రకుమార్ అన్నారు. సోమవారం కాటేదాన్‌లోని సీఐటీయూ కార్యాలయంలో రుద్రకుమార్ వలస కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంలో కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం ఒకటని ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేయడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వలస కార్మికులు ఎక్కువగా వస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. వలస కార్మికుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఇక్కడ యజమాన్యులు వారిచేత వెట్టిచాకిరి చేయించుకొని కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతర్జాతీయ వలస కార్మికుల చట్టం 1979 ఆధారంగా వారికి ఐడెంటి కార్డ్స్, కేవైసీ, వసతిగృహం ఇతర బెనిఫిట్స్ కార్మికులకు కల్పించాలని ఆయన అన్నారు. కాటేదాన్ వలస కార్మికుల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లలన్ షహని, మహేష్, కార్యదర్శిగా మధుకర్, సహాయ కార్యదర్శిలుగా ఎండి జారత్, కృష్ణగౌడ్, కోశాధి కారి బీమ్ శెట్టి, కమిటీ సభ్యులుగా 30 మంది ఉన్నారు.

జీపీ కార్మికుల జీతాలు చెల్లించాలి



- సీఐటీయూ సంఘం మండల కన్వీనర్ బుట్టి బాల్ రాజు
- సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-కందుకూరు

గ్రామపంచాయతీ కార్మికులకు 4 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సంఘం మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు మాట్లాడుతూ.. 4,5 నెలల నుండి పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని అన్నారు. ఈ నెలలోనే దసరా పండుగ ఉన్నందున జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలకు అవసరమయ్యే సామాగ్రి ఎలా కొనుగోలు చేసుకుంటారని ప్రశ్నించారు. కార్మికులకు గుర్తింపుకార్డులు, మాస్కులు, సబ్బులు, దుస్తులు వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో బానోతు సరిత స్పందించారు. వారం రోజులలో పంచాయతీ కార్మికుల సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు బాలరాజు గౌడ్, మదన్, జంగయ్య, నరసింహ, పాండు కార్మికులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడాలి

- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాజేంద్రనగర్



మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడా నాసిరకం, నాణ్యతా లోపం పనులు జరగకుండా చూడాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం అధికారులతో కలిసి దుర్గా నగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని డ్రయినేజ్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. నాణ్యతా లోపం పనులు చేసిన కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొని వస్తే తక్షణం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్‌గౌడ్, ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జలమండలి మేనేజర్ సాదిక్, వర్క్ ఇన్స్‌స్పెక్టర్ జియా, వర్క్ ఇన్స్‌స్పెక్టర్ వినయ్, బబ్లూ, శ్రీనివాస్, రాజు, ఎన్ను శంకర్, పాండు యాదవ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

'స్నేహభావం, సహకారం పెంపొందించడమే లక్ష్యం'



- బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా పూజా మహెూత్సవాలు
- ఈ ఉత్సవాలు 13వ తేదీ వరకు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సోదరభావం, స్నేహభావం, సహకారం పెంపొందించే లక్ష్యంతో బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 13వ తేదీ వరకు శ్రీ దుర్గాపూజా మహెూత్సవాలు నిర్వహించనున్నట్లు బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ పాల్, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ పాన్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ త్రిషీతా ముఖర్జీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇవి అసోసియేషన్ ద్వారా 51వ వార్షిక వేడుకలు అన్నారు. హైదరాబాదు, సికింద్రాబాద్ నగరాలలో బెంగాలీలు, ఇతర వర్గాల మధ్య స్నేహభావాన్ని ప్రోత్సహించడం లక్ష్యమన్నారు. ప్రాంతాలు, భాషలతో సంబంధం లేకుండా అందరూ ఈ ఉత్సవానికి హాజరవుతారని తెలిపారు. ముందుగా అక్టోబర్ 8వ తేదీన సార్వజనిన్ దుర్గోత్సవంతో ప్రారంభమవుతుందని తెలిపారు. మహాదశమి అక్టోబర్ 13తో ముగుస్తుందన్నారు. హైదరాబాద్‌లో నివసించే బెంగాలీలు ఈ అద్భుతమైన పూజా పందిరిని సందర్శించడం ద్వారా మంత్ర ముగ్ధులవుతారని పేర్కొన్నారు. పవిత్ర ధాక్, శంఖధ్వని, సప్తమి అక్టోబర్ 10, అష్టమి అక్టోబర్ 11, నవమి అక్టోబర్ 12 రోజుల్లో ప్రసాదం పంపిణీ ఉంటుందన్నారు. ఈ స్టాల్స్‌లో బెంగాలీ వంట కాలు, దక్షిణ భారత రుచులు, పానీపూరీ, చాట్, ఐస్ క్రీమ్‌లు, చైనీస్, బిర్యానీ, బేకరీ ఐటమ్‌లు ఆహార ప్రియులను కట్టిపడేయనున్నాయని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి దుర్గాదేవికి పుష్పాంజలి ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 7 గంటల నుంచి కోల్‌కతా, ముంబై, ఢిల్లీకి చెందిన ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయన్నారు. అక్టోబర్ 19 నుంచి 23వ తేదీ వరకు సాయంత్రం ఏడున్నర నుంచి ముంబై, కోల్‌కతాకు చెందిన కళాకారులతో సంగీత మహెూత్సవం ఉంటుందన్నారు. 10, 11, 12వ తేదీల్లో అన్నదానం కలదన్నారు. ఈ భోగ్ ప్రసాద్లో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంప్రదాయ ఫుడ్ ఫెస్టివల్ అక్టోబర్ 8న రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ఆనంద్ మేళాలో బెంగాల్ రుచులను ఆస్వాదించవచ్చన్నారు. అక్టోబర్ 13న మేయర్ బరన్ ఓ సిందూర్ ఖేలా ఉంటుందన్నారు. ఉదయం సంప్రదాయ ఆచారాల తర్వాత సాయంత్రం 4 గంటలకు విశార్జన్ ఉంటుందని తెలిపారు. ఈ ఈవెంట్‌ను ఫేస్‌బుక్ గ్రూప్‌లో ప్రత్యక్షంగా చూడవచ్చని పేర్కొన్నారు.

పేద ప్రజలకు నష్టం జరిగితే ఊరుకోబోం



- పేద ప్రజలకు ఇల్లు కేటాయించిన తర్వాతే కూల్చాలి
- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

మూసీ సుందరీకరణ పేరుతో పేద ప్రజలకు నష్టం జరిగితే ఊరుకోబోమని వారికి ఇండ్లు కేటాయిం చిన తర్వాతనే కూల్చివేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. సోమవారం కాటేదాన్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సీపీఐ(ఎం) రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కురుమయ్య ఆధ్వర్యంలో జరిగిన సీపీఐ(ఎం)నేతాజీ నగర్‌శాఖ మహాసభలో చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి మరో పక్క కార్మికుల వేతనాలు పెరగడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేసిందని ఇప్పుడున్న నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పేద ప్రజలను గుర్తించి ఇల్లు ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం నేతాజీనగర్ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా జి మణెమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, పార్టీ నాయకులు బాలస్వామి, వెంకటస్వామి, మొగులయ్య, మధు, మోహన్, జి అనసూయ, జ్యోతి ,రేణుక, నాగమణి, లక్ష్మి పాల్గొన్నారు.

మదర్ డెయిరీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం



- హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ఆరు మంది డైరెక్టర్లుగా సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం
- మదర్ డెయిరీ నూతన పాలకమండలికి అభినందనల వెల్లువ

నవతెలంగాణ-యాచారం

నల్గొండ, రంగారెడ్డి జిల్లాల మదర్ డెయిరీ నూతన చైర్మెన్‌గా గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆరు మంది డైరెక్టర్లుగా సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదర్ డెయిరీ నూతన పాలకమండలిని ఆయన అభినందించారు. యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన మండలి జంగయ్య యాదవ్ మదర్ డెయిరీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ యాదవ్, వెంకట్ రెడ్డి, బాసాని బుచ్చిరెడ్డి, మదర్ డెయిరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ



- జ్ఞాన సరస్వతి ఆలయ ఫౌండర్ సదా వెంకటరెడ్డి
- వైభవంగా బతుకమ్మ సంబురాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ పాత్రికేయురాలు రుద్రమ్మదేవి

నవతెలంగాణ-యాచారం

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని జ్ఞాన సరస్వతి ఆలయ ఫౌండర్ సదా వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి యాచారం మండల పరిధిలోని నందివనపర్తిలో శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం ముందు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ పాత్రికేయురాలు రాణిరుద్రమ్మ పాల్గొని మహిళలతో బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..ఆలయంలో దసరా పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమాలను అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక సేవలను జరుపుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కంబాళ్ళపల్లి ఉదయ్ శ్రీ, సలాం మండలి సభ్యులు జలంధర్ రెడ్డి, బ్రహ్మాచారి, సమన్వయ, ఉత్సవ మండలి సభ్యులు జలంధర్, మూడేళ్ల వెంకట్ రెడ్డి, రాఘవేందర్ శర్మ, శివకుమార్, నిఖిల్, సామ సంతోష్, రామనాథం, మాతృమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్‌షిప్‌ను సద్వినియోగించుకోవాలి

- ఇండస్ ఏజెన్సీ కో ఆర్డినేటర్ అభిషేక్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.సుప్రియ, ఒకేషనల్ టీచర్ మెండు రాజవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-మంచాల



ఆరుట్ల మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వృత్తి విద్యాకోర్సులో భాగంగా రిటైల్ ట్రెడ్ సంబంధించిన ఇంటర్న్‌షిప్ సద్వినియోగించుకోవాలనీ ఇండర్ ఏజెన్సీ కో ఆర్డినేటర్ అభిషేక్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.సుప్రియ, ఓకేషనల్ టీచర్ మెండు రాజవర్ధన్‌రెడ్డిలు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ..ఆరుట్ల గ్రామ మోడల్ స్కూల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదు వుతున్న 8 మంది విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులో రిటైల్ ట్రెడ్ సంబంధించిన ఇంటర్న్‌షిప్‌ను పర్య వేక్షించారని ముఖ్యంగా విద్యార్థులు కష్టపడి ఈ 10 రోజుల ఇంటర్న్ షిప్ చేస్తే జీవితంలో చాలా ఉపయోగపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ ఎస్.సుప్రియ మాట్లాడుతూ..విద్యార్థులు దసరా సెలవుల్లో 10 రోజుల పాటు ఇబ్రహీంపట్నంలోని ప్రముఖ వ్యాపారి చింతల నర్సింహ ఇంపారడైస్ షాపింగ్ మాల్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తున్నారని ఇదివారికి ప్రయోగపూర్వక జ్ఞానం వస్తుందని విద్యార్థులు తమ నిజ జీవితంలో సొంతంగా నిలబడేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.

మంత్రి పొంగులేటిని స్వాగతిస్తున్నాం



- మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం భవనం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని స్వాగతిస్తున్నామని మాజీ జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.1.18 కోట్ల నిధులతో తహసీల్దార్ భవనం నిర్మించినట్టు ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల లోపు అసంపూర్తిగా ఉన్న ఎంపీడీఓ, మండల మహిళా సమాఖ్య భవనాల నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహరెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, రైతు కో-ఆర్డినేటర్ జోగు వీరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ వార్డు సభ్యులు, నాయకులు మహేష్, లక్ష్మణ్, సీహెచ్ మహేష్, బీక్యా నాయక్, శ్రీకాంత్, జగన్, వెంకటేష్, రాజు, మహేష్, గణేష్, బాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ



- ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడిన కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి

నవతెలంగాణ-కేశంపేట

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ అని కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలో ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ఆమె పాల్గొని మహిళలతో కలిసి ఆమె బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, సూపర్‌వైజర్లు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై మత పరమైన నిర్మాణాలను తొలగించాలి

సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ పాటించాలి

సిటిజన్ రైట్స్ అసోసియేషన్

నవతెలంగాణ-కాప్రా

రోడ్లపై మతపరమైన నిర్మాణాలను తొలగించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని సిటిజన్ రైట్స్ అసోసియేషన్ సభ్యులు స్పష్టం చేశారు. సోమవారం ఈసీఐఎల్ కమలానగర్‌లోని సీఐటీయూ ఆఫీస్‌లో సుప్రీంకోర్టు వాక్యాలను బలపరుస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపూరి గిరీష్ అధ్యక్షత వహించారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. కొన్ని చోట్ల రహదారులపైన, ఫుట్‌ఫాత్‌లపై, మతపరమైన నిర్మాణాలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా అటువంటి నిర్మాణాలను ప్రత్యామ్నాయ ప్రదేశాలకు తరలించాలన్నారు. ఆ బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలని తెలిపారు. కర్రె మల్లేశం, కోమటి రవి, పి.బి చారి, ఏఆర్ వి ప్రసాద్‌లు మాట్లాడుతూ.. ఇటువంటి ఆలోచన సరైందని, దానికోసం మన కర్తవ్యంగా ప్రజల్లో చైతన్యం కల్పించి ప్రజల ద్వారా సమస్యలను ప్రభుత్వానికి తెలిపి సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం 'అభివృద్ధికి ఆటంకం కలిగించే నిర్మాణాలను తరలించే కృషికి (సిటిజన్ రైట్స్ అసోసియేషన్)కమిటీ' ఏర్పాటు చేశారు.

అమ్మపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

- హాజరైన ఎమ్మెల్యే టి ప్రకాష్‌గౌడ్



నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ సంప్రదాయంలో భాగమైన బతుకమ్మ సంబురాలు శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం ఘనంగా జరిగాయి. మాజీ జడ్పీటీసీ నీరటీ తన్విరాజుముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ బతుకమ్మ సంబురాల్లో మండలంలోని అన్ని గ్రామాల నుంచి మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేవీనవరాత్రి దసరా ఉత్సవాలకు ముందు తెలంగాణలో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై దసరాకు ముందు ఒక రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని తెలిపారు. ఈ పండుగ మహిళల ఆత్మగౌరవానికి తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమని అన్నారు. బతుకమ్మ పండుగ వస్తే రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. మహిళల్లో నూతన ఉత్తేజాన్ని నింపే ఏకైక పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రతి సంవత్సరం అమ్మపల్లి దేవాలయం వద్ద మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు ముదిరాజ్ బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తూ మహిళలను చైతన్య పరచడం శుభపరిణామం అన్నారు. మహిళల పండుగల పట్ల జడ్పీటీసీకి ఉన్న చిత్తశుద్ధి పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేస్తూ తన్విరాజును ప్రత్యేకంగా అభినందించారు. రానున్న సద్దుల బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నీలం మోహన్, ఎంపీటీసీ సరిత రవీందర్ నాయకులు కె. చంద్రారెడ్డి, డీ.వెంకటేశ్ గౌడ్, బొమ్మ దవనాకర్‌గౌడ్, ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



కాముని చెరువులో బతుకమ్మ విగ్రహావిష్కరణ

కాముని చెరువులో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కె. సుష్మామహేందర్‌రెడ్డి, కమిషనర్ సుమన్ రావు, కౌన్సిలర్లు స్రవంతి శ్రీకాంత్‌రెడ్డి, బండి భాగ్య లక్ష్మి శ్రీకాంత్ యాదవ్, గీత సిద్దేశ్వర్, లావణ్య శ్రీని వాస్ గౌడ్, లక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, రాణి యాదయ్య, సునీత దయానంద్, విజయలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు కవితా ప్రసాద్, సంతోష ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి గ్రామర్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేసి రంగురంగుల పూలతో బతుకమ్మ పేర్చి పాఠశాల ఆవరణలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకలకు మూడు గ్రామాలు అంతారం కౌకుంట్ల, తల్లారం గ్రామాలను ఎంచుకుని ఆయా గ్రామల కార్యదర్శి, మాజీ సర్పంచులు, మిగతా వార్డు మెంబర్లు బతుకమ్మ సంబురాలలో పాల్గొన్నారు. అలాగే ఆ గ్రామ మహిళలు కూడా పాఠశాల విద్యార్థులతో జతకట్టి సంబురాలను మరింత ఉత్సాహపరిచారు. అనంతరం మూడు గ్రామాల గ్రామ కార్యదర్శులకు, మాజీ సర్పంచులకు గ్రామ పెద్దలకు పాఠశాల తరఫున ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ చిరు సన్మానం చేశారు. పాఠశాల యాజమాన్యం స్వరూప్‌రెడ్డి, నల్లా నాయుడు, నాగరాజు, శ్రీనివాస్ వినోద్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగ అని, తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతీక, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ అన్నా రు. విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని సూచించారు. అనంతరం బతుకమ్మలను పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.





'దివిస్ జల ప్రసాదం ఏర్పాటు అభినందనీయం'

నవతెలంగాణ-కీసర

కీసరగుట్టలో భక్తుల సౌకర్యార్థం దివిస్ జల ప్రసాదం ఏర్పాటు చేయడం అభినందనీయమని కీసరగుట్ట ఆలయ చైర్మెన్ తటాకం నాగలింగం శర్మ అన్నారు. సోమవారం కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో దివిస్ లేబరేటరీ ఆధ్వర్యంలో దివిస్ జల ప్రసా దంను ఆలయ చైర్మెన్ నాగలింగం శర్మ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కట్ట సుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ కీసరగుట్ట శ్రీరామ లింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రం సందర్శించే భక్తులకు దివిస్ లేబరేటరీ యజమాన్యం జల ప్రసాదాన్ని వితరణ చేస్తున్నందుకు చాలా సంతోషం అన్నారు. దివిస్ లేబరేటరీ యజమాన్యం రూ.32 లక్షలతో రెండు జలప్రసాదం కేంద్రాలను భక్తుల కోసం ఏర్పాటు చేయడం అదృష్టం అని తెలిపారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ రామలింగే శ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దాత దివిస్ సీఎండీ దివి మురళీకృష్ణ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం ఫౌండర్ మెంబర్లు తటాకం నారాయణశర్మ, తటాకం వెం కటేశం శర్మ, సిబ్బంది అర్చకులు దివిస్ అధికారులు లైసెన్ ఆఫీసర్ బి.కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.